# S.S.C. PUBLIC EXAMINATIONS, MARCH-2025
# PRINCIPLES OF VALUATION

## (మూల్యాంకన నియమావళి)

# FIRST LANGUAGE, TELUGU PAPER - I & II
## ప్రథమ భాష : తెలుగు పేపర్- I & II

---

**సాధారణ సూచనలు :**

1. సహాయ పరీక్షకులు తప్పులను క్రీగీత (underline) చేసి చూపాలి.
2. సరైన సమాధానాన్ని (✓) తోను, కానిచో (×) తోను చూపాలి.
3. విద్యార్థి స్థాయిని బట్టి సమాధానానికి మార్కులు వేయాలి.
4. సమాధానం విషయానుగుణంగా ఉంటే కనిష్టంగా సగం కంటే ఎక్కువ మార్కులు ఇవ్వాలి.
5. 1/4, 3/4 వంటి మార్కులు ఇవ్వకూడదు.
6. విద్యార్థి రాసిన అంశాలలో లఘురూప, వ్యాసరూప సమాధానాలలో అక్షర దోషాలకు 1/8 మార్కు చొప్పున గరిష్టంగా ఒక్కొక్క విభాగానికి 1 మార్కు చొప్పున తగ్గించాలి.
7. ఒకే విధమైన తప్పులను ఒక తప్పుగానే లెక్కలోకి తీసుకోవాలి.
8. సరికాని జవాబులను కొట్టివేసి మార్జిన్‌లో '0' (సున్న) లేదా zero అని రాయాలి.
9. అసంగతం, అప్రస్తుతం, అధికం (extra) అయిన సమాధానం దగ్గర ఆయా పదాలను రాయాలి.
10. అధికంగా (extra) రాసిన సమాధానాలను కూడా పరిశీలించి, మార్కులను వేసి, ఎక్కువగా మార్కులను పొందిన వాటిని లెక్కలోకి తీసుకొని, మిగిలిన వాటికి "అధికం" (extra) అని రాయాలి.
11. పేజీవారీ, మార్కులను కుండలీకరణ (round) చేయాలి. మార్కులు లేనిలో "NIL" అని రాయాలి.
12. పేజీవారీ, ప్రశ్నవారీ మార్కుల సమానతను పరిశీలించిన తరువాతనే, పూర్ణసంఖ్య (రౌండ్ ఫిగర్) వేసి అక్షరాలలో (In words) రాయాలి.
13. ఉత్తీర్ణత (Pass Mark)కు దగ్గరగా ఉన్న విద్యార్థి సమాధాన పత్రాన్ని మరొకసారి పరిశీలించి విద్యార్థికి న్యాయం (Justice) జరిగేలా చూడాలి.

# విభాగం-I

## I. అవగాహన – ప్రతిస్పందన 32 మార్కులు

**1. కింది పరిచిత పద్యాలలో ఒక దానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 8 మా**

**సూచన :**

1. మొదటి మూడు ప్రశ్నలకు సరైన జవాబులు రాసినచో $3\times2=6$మార్కులు
2. నాలుగోదానికి సరైన ప్రశ్న తయారు చేసినందుకు 2 మార్కులు.

} 8 మార్కులు

**నీక వగచి వగచి నిర్భిన్న హృదయులై**
**విగతచక్షులైరి వినవె ? వార ;**
**లరిగి యింక నైన నమ్ముదుసల్ల యు**
**దగ్రశోకవహ్ని నార్పవయ్య !**

అ) ఈ పద్యంలోని మాటలు ధర్మవ్యాధుడు కౌశికునితో అన్నారు.

ఆ) కౌశికుని తల్లిదండ్రులు అంధులయ్యారు.

ఇ) తన తల్లిదండ్రుల శోకవహ్నిని/దుఃఖాగ్నిని కౌశికుడు చల్లార్చాలి.

ఈ) ఏదేని ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేసినచో మార్కులు ఇవ్వాలి.

**(లేదా)**

**భూమిలోన బుట్టు భూసారమెల్లను**
**తనువులోన బుట్టు తత్త్వమెల్ల**
**శ్రమలోన బుట్టు సర్వంబు తానేను**
**విశ్వదాభిరామ వినుర వేమ !**

ఉ) భూసారం భూమిలో పుడుతుంది.

ఊ) తనువులో పుట్టేది తత్త్వం/జ్ఞానం.

ఋ) సర్వ సంపదలు శ్రమ నుండి వస్తాయి.

ౠ) ఏదేని ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేసినచో మార్కులు ఇవ్వాలి.

**2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8 మా**

**సూచన :**

1. మొదటి మూడు ప్రశ్నలకు సరైన జవాబులు రాసినచో $3 \times 2 = 6$మార్కులు } 8 మార్కులు
2. నాలుగోదానికి సరైన ప్రశ్న తయారు చేసినందుకు 2 మార్కులు.

అ) రచయితకు సాహిత్య బీజాలు బాల్యంలోనే పడ్డాయి.

ఆ) రచయిత బాల్యమిత్రులు ప్రకాశరావు, అప్పారావు.

ఇ) చందమామ, బాల, పాపాయి పత్రికలు చదివి రచనలు చేశామని రచయిత చెప్పుకొచ్చారు.

ఈ) ఏదేని ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేసినచో మార్కులు ఇవ్వాలి.

**3. రామాయణం నుండి ఇచ్చిన కింది సంఘటనలు ఏయే కాండలకు చెందినవో రాయండి.**

**8 మా**

**సూచన :**

1. సరైన కాండల పేర్లు రాసిన ఒక్కొక్క సంఘటనకు 2 మార్కులు చొప్పున ($4 \times 2 = 8$ మార్కులు) ఇవ్వాలి.
2. కాండల పేర్లు ప్రధానం. వాక్య రూపంలో రాయడం మంచిది.

అ) "రామ లక్ష్మణ సహితుడయి విశ్వామిత్రుడు సిద్ధాశ్రమాన్ని చేరుకున్నాడు" అనే ఈ సంఘటన బాలకాండ లోనిది.

ఆ) "ఆకాశంలోనే నిలిచి శ్రీరాముణ్ణి శరణుకోరాడు విభీషణుడు" అనే ఈ సంఘటన యుద్ధకాండలోనిది.

ఇ) "ఒకవైపు మారీచుని మాటలు, మరోవైపు శూర్పణఖ పలుకులు లంకేశుని మనసును కుదిపేశాయి" అనే ఈ సంఘటన అరణ్యకాండలోనిది.

ఈ) "మరునాడు శ్రీరాముని ఆదేశం మేరకు గుహుడు నావను సిద్ధం చేశాడు" అనే ఈ సంఘటన అయోధ్యకాండలోనిది.

4. **కింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 మా**

**సూచన :**

1. మొదటి మూడు ప్రశ్నలకు సరైన జవాబులు రాసినచో 3×2=6మార్కులు
2. నాలుగోదానికి సరైన ప్రశ్న తయారు చేసినందుకు 2 మార్కులు.

} 8 మార్కులు

అ) మదర్‌థెరీసా మిషనరీస్ ఆఫ్ ఛారిటీని స్థాపించారు.

ఆ) నిర్మల్ హృదయ్ సేవా సదనం కుష్ఠురోగులకోసం ఏర్పాటు చేశారు.

ఇ) 2012 నాటికి 133 దేశాల్లో సంఘసేవలు విస్తరించాయి.

ఈ) పేరాలోని విషయానికి సంబంధించి ఏదేని ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేసినచో మార్కులు ఇవ్వాలి.

## విభాగం-II

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(36 మార్కులు)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **3 × 4 = 12**

**సూచన :** 5, 6, 7 ప్రశ్నల వరకు సంబంధిత అంశాలు ఏవి రాసినా మార్కులు ఇవ్వాలి.

| | | |
|---|---|---|
| విషయానికి | 3 మా | } 4 మా |
| వాక్య నిర్మాణానికి | 1 మా | |

5. **"యుద్ధ విజేత" పాఠ్యభాగ కవిని గురించి రాయండి.** **4 మా**

**జ.** ∗ యుద్ధ విజేత పాఠ్యభాగ కవి శ్రీ నేతల ప్రతాప్ కుమార్ గారు.

∗ ఈయన ఆగష్టు 13, 1965వ సంవత్సరంలో జన్మించారు.

∗ నేటి తూర్పు గోదావరి జిల్లా (ఒకప్పుడు పశ్చిమగోదావరి) "నిడదవోలు" మండలం "విజ్జేశ్వరం" గ్రామంలో జన్మించారు.

* శాంతకుమారి, సత్యం వీరి తల్లిదండ్రులు.
* పాలకంకి, దళిత నానీలు, అన్నం గిన్నె, పుట్టినరోజు ఒక్కటే, భీంపాల రాగం మొ॥వి వీరి రచనలు.
* "సమతా వసంతగానం" వీరి రచనలలో ప్రసిద్ధిపొందిన రచన.
* 'విమల శాంతి జాతీయ కవితా పురస్కారం" అందుకున్నారు.

**గమనిక :** పై అంశాలలో ఏవైనా **నాలుగు వాక్యాలలో** రాస్తే 4 మార్కులు ఇవ్వాలి. కవి పేరు తప్పని సరిగా రాయాలి.

**6. "నాటకం" ప్రక్రియ గురించి రాయండి.** 4 మా

**జ.**
* దశవిధ రూపకాలలో నాటకం ఉత్తమమైనదని సాహితీ విమర్శకుల అభిప్రాయం.
* నటులచే ప్రదర్శింపబడేది నాటకం. "కావ్యేషు నాటకం రమ్యం" అన్నారు అలంకారికులు.
* నాటకం అనేది సమాహారకళ. ఇతర సాహిత్య ప్రక్రియల లక్షణాలు నాటకంలో ఉండడం వల్ల నాటక ప్రక్రియ అగ్రస్థానం పొందింది.
* నాటకంలో సహజంగా నాలుగు నుండి పది అంకాలు ఉంటాయి.
* నాటకంలో సంభాషణలకు, నటుల హావభావ ప్రదర్శనలకు అవకాశం ఉంటుంది.
* దీనిలో రసపోషణ ప్రేక్షకులను ఆకట్టుకొనే విధంగా ఉంటుంది.

**గమనిక :** పై అంశాలను ఏవైనా **నాలుగు వాక్యాలలో** రాస్తే 4 మార్కులు ఇవ్వాలి.

**7. "హనుమంతుడు" పాత్ర స్వభావాన్ని రాయండి.** 4 మా

**జ.**
* కేసరి, అంజనీదేవి దంపతులకు వాయుదేవుని అనుగ్రహం వలన జన్మించిన వర పుత్రుడు.
* సుగ్రీవుని మంత్రి, శ్రీరామునికి నమ్మిన బంటు.
* వేద వేదాంగాలను క్షుణ్ణంగా చదివినవాడు.

* సందర్భోచితంగా మాట్లాడగల చక్కని మాటతీరు కలవాడు. తన వాక్చాతుర్యంతో శ్రీరాముని మెప్పు పొందినవాడు.
* తన శక్తి సామర్థ్యాలు తనకు తెలియని, అంతఃప్రేరణతో ఆత్మవిశ్వాసాన్ని పొందగల అసమాన బలశాలి. నూరు యోజనాల సముద్రాన్ని దాటి రాగల ఏకైక వానర వీరుడు.
* అప్పగించిన పనికి తోడుగా అదనపు పనులు నిర్వహించగల కార్యసాధకుడు.
* అశోకవనాన్ని ధ్వంసం చేయడంతోపాటు, లంకాదహనం గావించి రావణునికి వెన్నులో వణకు పుట్టించిన శ్రీరామదూత.
* "సంజీవని" తీసుకువచ్చి లక్ష్మణుని ప్రాణాలు కాపాడిన ప్రాణదాత.

**గమనిక :** పై అంశాలను ఏవైనా **నాలుగు వాక్యాలలో** రాస్తే 4 మార్కులు ఇవ్వాలి.

**కింది ప్రశ్నలకు 8 నుంచి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 8 = 24**

**సూచన :** 8, 9 ప్రశ్నలకు ఇచ్చిన అంశాలు వంటివి ఏవి రాసినా కింద పేర్కొన్న విధంగా మార్కులు ఇవ్వాలి.

| | | |
|---|---|---|
| విషయానికి | 6 మా | 8 మా |
| వాక్య నిర్మాణక్రమానికి | 1 మా | |
| పదజాలానికి | 1 మా | |

**8. "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశాన్ని సొంత మాటలలో రాయండి. 8 మా**

**జ.**
* "ప్రకృతి సందేశం" గేయం ద్వారా కవి వై.సి.వి. రెడ్డి మానవులకు ప్రకృతి ఇచ్చే సందేశాన్ని అందంగా వర్ణించారు.
* పర్వత ప్రాంతాల్లో ఉన్న స్వచ్ఛమైన సరస్సులో పూచే తామర పువ్వులు, తుమ్మెదలకు ఆనందాన్ని ఇస్తున్నాయి.

* వసంత కాలంలో మామిడి చెట్లు కోయిలలకు ఆహారంగా మామిడి చిగురును అందిస్తున్నాయి.
* ఈ దృశ్యాలు ఒకరినొకరు సహకరించుకోవడమే మన సంస్కృతి అనే గొప్ప సందేశాన్ని ఇస్తున్నాయి.
* ఆకాశంలో సంచరించే అందమైన మేఘాలు పర్వత శిఖరాలను కౌగిలించుకొంటున్నాయి. కొండకోనల్లో నిండుగా పూచిన పూలతీగలు చెట్లను అల్లుకుంటున్నాయి. ఇవి మానవులు ఐకమత్యంతో ఉండాలని సందేశాన్ని ఇస్తున్నాయి.
* రామచిలుకలు ఆకాశంలో స్వేచ్ఛగా తిరుగుతూ ఆకాశానికి ఆనందాన్నిస్తున్నాయి. లకుముకి పిట్టలు ఎంతోప్రేమగా చెట్లకొమ్మలపై గుసగుసలాడుతూ నివసిస్తున్నాయి. ఇవి పరస్పరం ప్రేమానురాగాలతో జీవించాలని సందేశాన్ని ఇస్తున్నాయి.
* మబ్బులు పట్టినప్పుడు నెమళ్ళు ఆనందంతో పురివిప్పి నాట్యం చేస్తున్నాయి. కొండలపై నుండి ప్రవహించే సెలయేళ్ళకు చిరుగాలులు ఆటపాటలు నేర్పుతున్నాయి. ఇవి మనుషులంతా స్వేచ్ఛ, సమానత్వంతో సాగాలని సందేశాన్ని ఇస్తున్నాయి.
* కలిసికట్టుగా చీమలు తిండిగింజలను సేకరిస్తాయి. తేనెటీగలు ప్రతి పువ్వు నుండి తేనెను సేకరించి ఇతరులకు కూడా పంచుతాయి. ఇవి క్రమశిక్షణతో కలిసిమెలిసి జీవించాలని మానవులకు సందేశాన్ని ఇస్తున్నాయి.
* ప్రజలకు ప్రేమను పంచడానికి మతాలు పుట్టాయి. కానీ, కొందరు స్వార్థంతో మతాల సారాంశాన్ని వక్రీకరించి మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. ఇలాంటివి ఇక జరుగకూడదని కవి ఆకాంక్షించారు.
* ఆకాశంలో అందంగా ఎగిరే పక్షులు కష్టపడి పని చేసే కార్మికులు, కర్షకులకు స్ఫూర్తినిస్తున్నాయి. ప్రపంచంలో అంతటా శాంతిని నెలకొల్పాలని, అందరూ సమానత్వంతో జీవించాలని కవి కోరుతున్నారు.

**సూచన :** ఇలాంటి అంశాలు ఏవి రాసినా మార్కులు ఇవ్వాలి.

(లేదా)

**ఆంగ్లేయులు నిరంకుశత్వ పాలనలో భారతీయుల పరిస్థితిని సొంతమాటల్లో రాయండి.**

జ. "జలియన్ వాలాబాగ్" పాఠం ద్వారా కవి ఉమర్ అలీషా ఆంగ్లేయుల నిరంకుశత్వ పాలనలో భారతీయుల పరిస్థితిని కళ్ళకు కట్టేలా వర్ణించారు.

* కవి భారతీయుల శౌర్య పరాక్రమాలను చాటి చెప్పడంతో పాటు ఆంగ్లేయులు భారతీయులను ఏ విధమైన చిత్ర హింసలకు గురిచేశారో ఇందులో వర్ణించారు.
* ఆంగ్లేయులు భారతీయులకు బానిసత్వాన్ని ఉగ్గుపాలతో పోసి అన్న వస్త్రాలను దోచుకున్నారు. కరువనే రక్కసిని సృష్టించారు.
* సాధు స్వభావం కలిగిన వేలాదిమంది అమాయకులను డయ్యరనే ఆంగ్ల పిశాచం పొట్టన పెట్టుకొంది.
* ఆంగ్లేయులు భారతీయుల మధ్య కలతలను సృష్టించి, కక్షలను పెంచి పోషించారు. భరించలేని పన్నులు వేసి, విదేశీ మత్తు వస్తువులనమ్మి మన సంపదనంతా దోచుకున్నారు.
* స్వాతంత్ర్య కాంక్షను బలవంతంగా అణచివేసేలా చట్టాలను తెచ్చారు. లేత ఆకుల వంటి పసిపిల్లలను ఎండలో నడిపించి తీవ్రంగా హింసించారు.
* పాదచారులను కిందకు తోసి పొట్టలపై పొడిచారు.
* ఏ తప్పు ఎరుగని వారిని సైతం, నిలబెట్టి చితుకగొట్టారు. అంతఃపురాలలోకి ప్రవేశించి, స్త్రీలను జుట్టుపట్టి బయటకు ఈడ్చుకొని వచ్చి, అవమానించారు.
* వేలాదిమంది ప్రజల ప్రాణాలను తమ తుపాకులతో బలిగొన్నారు.
* ఈ విధంగా ఆంగ్లేయులు అంతులేని దురాగతాలకు, దౌర్జన్యాలకు పూనుకొన్నారు.

**సూచన :** ఇలాంటి అంశాలు ఏవి రాసినా మార్కులు ఇవ్వాలి.

**9. సీతారాముల కళ్యాణాన్ని వివరించండి.** **8 మా**

**జ.** * విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో మిథిలకు చేరుకొన్నాడు. జనక మహారాజు వీరిని సముచితంగా సమాదరించాడు.

* మరునాడు ప్రాతఃకాలంలో, జనకుడు విశ్వామిత్రుని అభ్యర్థన మేరకు, శివధనుస్సు చరిత్రను, సీత పుట్టుకకు సంబంధించిన వివరాలను తెలియజేశాడు.

* "శివ ధనుస్సును ఎక్కుపెట్టగల పరాక్రమవంతుడే సీతకు తగిన భర్త" అనే తన అభిమతాన్ని వెల్లడించాడు.

* విశ్వామిత్రుని కోరిక మేరకు, జనకుడు ఆజ్ఞాపించగా, బలిష్ఠులు, దీర్ఘకాయులైన ఐదువేల మంది అతికష్టం మీద శివధనుస్సుతో కూడిన పేటికను తీసుకు వచ్చారు.

* విశ్వామిత్రుని అనుమతితో శ్రీరాముడు ధనుస్సు మధ్యభాగాన్ని అవలీలగా పట్టుకున్నాడు. ధనుర్విద్యలో ఆరితేరిన రాముని చేయిసోకగానే ఆ శివధనుస్సు వంగింది. వింటి నారిని సంధించాడు రాముడు. వేలాది మంది సభాసదులు ఆశ్చర్యంలో మునిగిపోగా, అల్లెతాడును ఆకర్ణాంతంగా (చెవిదాకా) లాగాడు.

* పిడుగు పాటులా భయంకర శబ్దాన్ని చేస్తూ విల్లు ఫెళ్ళున విరిగింది. విశ్వామిత్రుడు, జనకుడు, రామలక్ష్మణులు తప్ప మిగతా వారంతా మూర్ఛపోయారు.

* ఇచ్చిన మాట ప్రకారం సీతారాముల కళ్యాణం జరపడానికి సంసిద్ధుడయ్యాడు జనకుడు. దశరథ మహారాజుకు వర్తమానం పంపాడు. అయోధ్య నుండి అందరూ తరలి వచ్చారు.

* జనకుడు తన కుమార్తెలైన సీతను, ఊర్మిళను రామ లక్ష్మణులకు, తన తమ్ముడు కుశధ్వజుని కుమార్తెలైన మాండవిని, శ్రుతకీర్తిని భరత శత్రుఘ్నులకు ఇచ్చి వివాహాలు జరిపించాడు. అంగరంగ వైభవంగా జరిగాయి కళ్యాణాలు.

**సూచన :** ఇలాంటి అంశాలు ఏవి రాసినా మార్కులు ఇవ్వాలి.

**(లేదా)**

## శ్రీరామ సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది ?

జ. * కిష్కింధను పరిపాలించిన వానరరాజు వాలి. వాలి సోదరుడు సుగ్రీవుడు.

* సుగ్రీవుడు తాను లేని సమయంలో రాజ్యాన్ని చేజిక్కించుకున్నాడని అపార్థం చేసుకొన్న వాలి, అతణ్ణి రాజ్యం నుండి బహిష్కరించగా, వాలి నుండి రక్షణ కోసం సుగ్రీవుడు ఋష్యమూక పర్వతంపై తలదాచుకొంటాడు.

* రామ లక్ష్మణులు సీతాన్వేషణ చేస్తూ ఋష్యమూక పర్వతం దగ్గరకు వచ్చారు.

* సుగ్రీవుడు వారిని చూసి, తన అన్న వాలి తనను చంపించడానికి పంపిన వీరులేమో అని భయపడ్డాడు.

* వారి వివరాలు తెలుసుకొనిరావలసినదిగా తన మంత్రియైన హనుమంతుణ్ణి రామలక్ష్మణుల వద్దకు పంపాడు.

* హనుమంతుడు సన్యాసిరూపంలో రామలక్ష్మణుల వద్దకు వచ్చాడు. వారి రూపాన్ని పొగిడి వారి పరిచయం కోరాడు.

* మౌన ముద్ర దాల్చిన రామలక్ష్మణులకు సుగ్రీవుని గురించి, అతనికి వాలి వలన జరిగిన అన్యాయం గురించి చెప్పి, తాను సుగ్రీవుని మంత్రినని, తన పేరు హనుమంతుడని పరిచయం చేసుకున్నాడు.

* హనుమంతుని మాట తీరు శ్రీరాముణ్ణి ఆకట్టుకొంది. లక్ష్మణుడితో హనుమంతుణ్ణి పొగుడుతూ మాట్లాడాడు. తమ గురించి అతనితో మాట్లాడమన్నాడు.

* శ్రీరాముడి ఆదేశం మేరకు లక్ష్మణుడు తమ వృత్తాంతాన్ని హనుమంతుడికి వివరించాడు. తమకు సుగ్రీవుడి సాయం కావాలని చెప్పాడు.

* సన్యాసి రూపం వదిలిన హనుమ, రామలక్ష్మణులను భుజాలపై ఎక్కించుకొని సుగ్రీవుని వద్దకు తీసుకువచ్చాడు.

* అగ్ని సాక్షిగా శ్రీరామ సుగ్రీవులు స్నేహితులయ్యారు. ఇలా వారికి మైత్రి ఏర్పడింది.
* సుగ్రీవుడు శ్రీరామునితో "ప్రాణమిత్రులుగా ఉందాం" అని చెప్పి, తనకు "వాలి భయం లేకుండా అభయం" కావాలని కోరాడు. వాలిని చంపుతానని శ్రీరాముడు మాట ఇచ్చాడు. సీతాన్వేషణకు తాను సహాయం పడతానని సుగ్రీవుడు మాట ఇచ్చాడు.

**సూచన :** ఇలాంటి అంశాలు ఏవి రాసినా మార్కులు ఇవ్వాలి.

**10. కష్టాలకు కుంగిపోకుండా, ధైర్యంగా మెలగాలని తెలియజేస్తూ, మీ మిత్రునికి లేఖ రాయండి.**

జ.

| | |
|---|---|
| ప్రదేశము మరియు తేదీలకు | 1 మా |
| సంబోధనకు | 1 మా |
| సంబంధిత విషయానికి | 4 మా |
| దిగువ సంబంధ వాచకానికి | 1 మా |
| చిరునామాకు | 1 మా |
| మొత్తం | 8 మా |

**పై సూచనలు పాటించినచో మొత్తం 8 మార్కులు ఇవ్వాలి.**

**(లేదా)**

మీరు మీ పాఠశాలకు నాయకులైతే ఏయే కార్యక్రమాలను నిర్వహిస్తారో తెలియచేస్తూ "వ్యాసం" రాయండి.

| | |
|---|---|
| ఉపోద్ఘాతమునకు | 1 మా |
| సంబంధిత విశ్లేషణకు | 6 మా |
| ముగింపునకు | 1 మా |
| మొత్తం | 8 మా |

**పై సూచనలు పాటించినచో మొత్తం 8 మార్కులు ఇవ్వాలి.**

# విభాగం-III

**III. భాషాంశాలు** **(32 మార్కులు)**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **9 × 2 = 18**

11. సుదతీ నూతన మదనా !

మదనాగ తురంగ పూర్ణమణిమయ సదనా !

**– పై వాక్యంలో "ముక్తపదగ్రస్తాలంకారం" కలదు.** **2 మా**

**(అలంకారాన్ని గుర్తిస్తే చాలు. లక్షణం రాయనవసరం లేదు)**

| | మ | స | జ | స | త | త | గ |
|---|---|---|---|---|---|---|---|
| | U U U | I I U | I U I | I I U | U U I | U U I | U |
| 12. | నీతిందా | నతలం | చిచేయc | బనిగా | నీకాక | పోనీబ | ల |

**ఈ పద్యపాదము "శార్దూలము" అనే వృత్త పద్యమునకు చెందినది.**

గురులఘువులు గుర్తించి గణ విభజన చేస్తే 1 మా
ఏ పద్య పాదమో రాస్తే 1 మా
} 2 మార్కులు

**(ఇక్కడ రెండో పాదంలోని "వ్రా" అనే సంయుక్తాక్షరం ముద్రణ కాలేదు, కనుక విద్యార్థులు చివరి అక్షరాన్ని లఘువుగా గుర్తించినా మార్కులు ఇవ్వాలి)**

13. అ) పదును పెట్టు / మెరుగులు దిద్దు **1 మార్కు**
ఆ) (ఆ) చీకటి / (అ) మబ్బు **1 మార్కు**
} 2 మార్కులు

* పాఠ్యపుస్తకం ప్రకారం "అంధకారము" నకు సరియైన అర్థం చీకటి. కానీ పదకోశాలలో "మబ్బు" పర్యాయపదంగా ఉన్నందువలన (అ) మబ్బు (ఆ) చీకటి అనే రెండింటిలో విద్యార్థి ఏది రాసినా మార్కులు ఇవ్వాలి.

14. అ) కాంక్ష, వాంఛ, ఆకాంక్ష, ఆశ, ఈప్సితం మొ॥వి. **1 మార్కు**
ఆ) (అ) జయం, విజయం **1 మార్కు**
} 2 మార్కులు

15. అ) హంస 1 మార్కు
ఆ) (ఆ) రక్కసుడు 1 మార్కు } 2 మార్కులు

16. అ) నెమలి, ప్రేమ, నెమ్మది 1 మార్కు
ఆ) (అ) సుధ, పాలు 1 మార్కు } 2 మార్కులు

17. అ) విశ్వానికి నాథుడు (శివుడు) 1 మార్కు
ఆ) (అ) కాంతిని కలుగజేయువాడు (సూర్యుడు) 1 మార్కు } 2 మార్కులు

18. శ్రీరామ రక్ష **2 మార్కులు**

19. మిక్కిలి దుఃఖించు / మిక్కిలి బాధపడు
అని చెప్పే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు. **2 మార్కులు**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 14 × 1 = 14 మా.**

20. అభి + అంతరము **1 మార్కు**

21. సంవత్సరాలు **1 మార్కు**

22. (అ) సవర్ణదీర్ఘ సంధి **1 మార్కు**

23. నాలుగు సంఖ్య గల దిక్కులు **1 మార్కు**

24. (ఆ) ద్వంద్వ సమాసం **1 మార్కు**

25. (ఆ) ఈ మహానుభావుడు మనల్ని చూడాలనే కోరికతో
ఇక్కడికి వచ్చాడని చెప్పగానే **1 మార్కు**

26. సరళ నాట్యం చేయలేదు. **1 మార్కు**

27. (ఇ) తినక **1 మార్కు**

28. జీవని చిత్రాలెన్నో గీచి/గీసి ప్రథమ బహుమతిని పొందింది **1 మార్కు**

| | | |
|---|---|---|
| 29. | (అ) వైద్యం వైద్యుని చేత చేయబడింది. | **1 మార్కు** |
| 30. | ప్రశ్నార్థకం | **1 మార్కు** |
| 31. | (అ) సందేహార్థకం | **1 మార్కు** |
| 32. | సామర్థ్యార్థకం | **1 మార్కు** |
| 33. | (3) ఆశ్చర్యార్థకం | **1 మార్కు** |

**గమనిక : 33వ ప్రశ్నకు అ, ఆ, ఇ, ఈ లకు బదులుగా 1, 2, 3, 4 అనే అంకెలు ముద్రితమయ్యాయి. కనుక గమనించి, సరైన దానికి మార్కులు ఇవ్వాలి.**

****